క్లుప్తంగా

రైతుబజారులో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు ఇలా.. టమాట రూ. 99, వంకాయ 35, బెండ 65, పచ్చి మిర్చి 65, కాకర 55, బీర 45, క్యాబేజి 17, ఫ్రెంచి బీన్స్ 55–95, క్యారెట్ 45, దొండ 18–23, చిక్కుడు 35–65, గోకర 40, బీట్ రూట్ 28, క్యాప్సికం 70, ఆలు 23, దోస 20, సొర 15, పొట్ల 18, ఉల్లిగడ్డ 18, చామగడ్డ 40. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

మలక్‌పేట ఎస్‌హెచ్‌ఓగా శ్రీనివాస్



శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కసపరాజు శ్రీనివాస్

మలక్‌పేట: సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలో పలువురు ఎస్‌హెచ్‌ఓలు బదిలీ అయ్యారు. ఎస్‌బీ సిటీ నుంచి బదిలీపై వచ్చిన జి. శ్రీనివాస్ మలక్‌పేట ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన కసపరాజు శ్రీనివాస్ సర్వీస్ సరెండర్ టూ ఐజీపీ ఎంజెడ్–2కి బదిలీ అయ్యారు. అదే విధంగా మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వెయిటింగ్‌లో ఉన్న పి. రవీంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని విధులు నిర్వహించిన ఎం. ప్రవీణ్‌కుమార్ ట్రాఫిక్ అడ్మిన్‌గా బదిలీ అయ్యారు.

సమస్యల పరిష్కారానికి కృషి



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: కాలనీలలో సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్–1లో గత కొంత కాలంగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెలతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. కాలనీలలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ప్రధానకార్యదర్శి ధనరాజ్, నాయకులు నవీన్ పాల్గొన్నారు.

సన్మానం



మార్గం రాజేష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు

దిల్‌సుఖ్‌నగర్: ప్రపంచ వీవర్స్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మంగళగిరిలో సోమవారం జరిగిన కాన్ఫరెన్స్‌లో వివిధ రంగాలలో సేవలు అందించిన ప్రముఖులను ఘనంగా సన్మానించారు. గత మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాల అనాథ, నిరుపేద విద్యార్థులకు ఉచిత భోజన, వసతి, విద్యా సౌకర్యాలు కల్పిస్తున్న కృషి అనాథ విద్యార్థి గృహం అధ్యక్షులు మార్గం రాజేష్‌ను ప్రపంచ వీవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అంజన్ కర్నాటి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజన్ కర్నాటి మాట్లాడుతూ.. రాజేష్ చేస్తున్న సేవలు అమోఘమన్నారు.

రాత పుస్తకాల పంపిణీ



రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: విద్యార్థులు విద్యలో రాణించాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు.డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జీవితాలను మార్చేది విద్య మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లీలరాణి, ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపల్ రాధకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

శివారు కాలనీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: నగర శివారులో నివాసాలు వేగంగా విస్తరిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆయా కాలనీలలో మౌలిక సదపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్‌లోని దత్తాత్రేయకాలనీలో అంతర్గత డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మంచి నీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, టీఆర్ఎస్ డివిజన అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, నాయకులు అంజలి, మల్లేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం..

లింగోజిగూడ: నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని కామేశ్వర కాలనీ, షిరిడీ సాయినగర్, అధికారినగర్, ధర్మపురి కాలనీ, అల్తాఫ్‌నగర్, వైత్రినగర్, ఎస్‌బీహెచ్ కాలనీ వెంచర్–3, ఎల్‌బీనగర్ ఓల్డ్ విలేజ్‌లో సుమారు రూ.3.16 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, ఏఈ విజయ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు నర్రె శ్రీనివాస్, తిలక్‌రావు, శ్రావణ్‌గుప్తా, లక్ష్మీప్రసన్న, వెంకట్‌రెడ్డి, దయానంద్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

నరకప్రాయంగా జాతీయ రహదారి

కాంగ్రెస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి



ఆటోనగర్ వద్ద నిరసన తెలుపుతున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు విజయవాడ జాతీయ రహదారి అడుగడుగునా గుంతలమయంతో ప్రజలు నరకయాతన పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. జాతీయ రహదారి ఆటోనగర్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని పలు జిల్లాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు వచ్చే ప్రయాణికులకు ప్రధాన రహదారి గుంతలమయంగా ఉండటంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ జలమయమై గుంతలుకనబడక వాహనదారులు ప్రమాదాలకు గురై ఎంతోమందికి గాయాలు కాగా కొందరు ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ విశ్వనగరంగా చేసామని గొప్పలు చెప్పుకునే కేటీఆర్, సీఎం కేసీఆర్‌కు ప్రజల బాధలు పట్టవా అని ప్రశ్నించారు. సమస్య తీవ్రంగా ఉందని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటంలేదని స్థానికులు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఎల్‌బీనగర్ అభివృద్ధి కోసమే పార్టీ ఫిరాయించానని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యేకు తన సొంత ఆస్తులు కాపాడుకోవటమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. జాతీయ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, శశిధర్‌రెడ్డి, నర్సింహ్మయాదవ్, మంజులరెడ్డి, వేణుయాదవ్, రాజశేఖర్, గణేష్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, గాంధీ నాయక్, జైపాల్‌రెడ్డి, భాను, రత్నకుమారి, నారాయణ, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

వర్షపు నీరు నిల్వకుండా చర్యలు



పైప్‌లైన్ పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: వర్షపునీరు రహదారులపై ఆగకుండా చర్యలు తీసుకుంటున్నామని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు డివిజన్ పరిధిలోని ఎరుకలబస్తీలో నీరు నిల్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. జీహెచ్‌ఎంసీ అధికారులతో చర్చించిన కార్పొరేటర్ అక్కడ అదనపు పైప్‌లైన్లు నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం జీహెచ్‌ఎంసీ ఎరుకులబస్తీలో పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి కార్పొరేటర్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో వర్షాలతో సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

లింగోజిగూడ: డివిజన్ పరిధిలోని గ్రీన్‌పార్క్ కాలనీ సంక్షేమ సంఘం, వేంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గాన్ని సోమవారం కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జగన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కేఆర్.మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా రవీందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దేవేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రగుప్తా, లింగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మధుసూదన్, అంజయ్యగౌడ్ శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్‌గుప్తాను ఎనుకున్నారు.

సాయి ఆలయం సందర్శన



షిరిడీలోని సాయిబాబా దేవాలయ సీఈఓ, ఐఏఎస్ అధికారి పి.శివశంకర్ సోమవారం దక్షిణ షిరిడీగా ప్రసిద్ధిగాంచిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు చేసిన ఆయన ఆలయ నిర్వహణ, ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య ఆయనను శాలువాతో సత్కరించి బాబా చిత్రపటాన్ని బహూకరించారు. –చైతన్యపురి

'పేదలపట్ల బీఆర్‌ఎస్ పక్షపాత ధోరణి'



కమలానగర్‌లో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న హరిగౌడ్

మలక్‌పేట: బీఆర్‌ఎస్ సర్కార్ పేదల పట్ల పక్షపాత ధోరణి అవలంభిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మీడియా ఇన్‌చార్జి లింగాల హరిగౌడ్ అన్నారు. సోమవారం మలక్‌పేట నియోజవర్గం లోని పలు ప్రాంతాలలో పర్యటించిన అనంతరం మాట్లాడారు. పేదలు ఉంటున్న ప్రాంతాలలో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆజంపుర డివిజన్ కమలానగర్‌లో ప్రభుత్వ గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిలో ఉంటున్న పేదలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారన్నారు. శిథిలావస్థకు చేరిన వాటిని తొలగించి వాటి స్థానంలో డబుల్ బెడ్రూమ్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. వానొస్తే నగరం ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణించలేమన్నారు. బీజేపీతోనే పేదల జీవితాల్లో మార్పు సాధ్యమన్నారు.

మూసీ పరిసర వాసులు అప్రమత్తంగా ఉండాలి



శంకేశ్వరబజార్‌లో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

మలక్‌పేట: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ నాయకులు సూచించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రారావు, బీజేపీ కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణ, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి సోమవారం మూసారంబాగ్ బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ .. కేంద్రం ప్రభుత్వం నిధులు ఇచ్చినా మూసీ ప్రక్షాళన జరగడం లేదని ఆరోపించారు. ఓల్డ్ సిటీ ప్రజలు వర్షాలకు ఇబ్బందులు పడుతున్నారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధికి కోట్లు ఖర్చు చేశామని కేసీఆర్, కేటీఆర్ చెబుతున్నారని, అవి ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. మూసారంబాగ్ బ్రిడ్జిని ఎందుకు నిర్మించడం లేదన్నారు. నగరంలో ఇలాంటి బ్రిడ్జిలు మూడు ఉన్నాయని వాటి పరిస్థితి కూడా అంతే ఉందన్నారు. ప్రజా సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల హరిగౌడ్, దేవేందర్, కోటేశ్వర్‌రావు, సుబాష్ చందర్, శ్రీకాంత్‌రెడ్డి, కొంగర ప్రవీణ్, రమణ్‌సింగ్, నవీన్ పాల్గొన్నారు.

ముంపు బాధితులను ఆదుకోవాలి

సైదాబాద్: ముంపు బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు, పార్టీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హరిగౌడ్, కొత్తకాపు రవీందర్‌రెడ్డి మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని లోయర్ చాదర్‌ఘాట్ బ్రిడ్జి, ఓల్డ్‌మలక్‌పేట, శంకర్‌నగర్, సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వరబజార్‌లోని నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అయినా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌చందర్జీ, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి పాల్గొన్నారు.

తీజ్ వేడుకలతో గిరిజనుల్లో ఐక్యత



గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి

సైదాబాద్: తీజ్ వేడుకలు గిరిజనుల్లో ఐక్యతను చాటుతాయని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని నీలం సంజీవరెడ్డి నగర్‌లోని జగదాంబ ఆలయంలో రెండో రోజు తీజ్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధి వీరేంద్రబాబు యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ శ్వేతారెడ్డి గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ వేడుకల్లో భాగంగా గిరిజన మహిళలకు మొలకలు అందజేశారు. మొలకల బుట్టలు నెత్తిన పెట్టుకొని సరూర్‌నగర్ చెరువు వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బంజారాలు ఎక్కడ ఉన్నా సామూహికంగా తీజ్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు.

మంత్రి సబితను బద్నాం చేసే కుట్ర

బడంగ్‌పేట దళిత నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు

బడంగ్‌పేట్: దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న మంత్రి సబితారెడ్డిని బద్నాం చేసేందుకు బడంగ్‌పేటకు చెందిన కొంతమంది నాయకులు.. తమవర్గంలోని కొంతమంది దళితుల భూమి విషయంలో కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని బడంగ్‌పేటకు చెందిన దళితులు కొట్టి పారేశారు. సోమవారం బడంగ్‌పేటలో బడంగ్‌పేటకు చెందిన దళిత నాయకులు మాట్లాడుతూ.. బడంగ్‌పేటలోని దావత్‌ఖాన్‌గూడలో సర్వేనెంబర్–2లో దళితులకు 40.12 ఎకరాల భూమి గతంలో ఉండగా కొన్నేళ్లు సాగుచేసుకుంటూ వస్తున్నారు. కాలక్రమేనా 30 ఏళ్ల క్రితమే ప్రభుత్వం తీసేసుకుందని వారన్నారు. అప్పట్లో హోంమంత్రిగా ఉన్న సబితారెడ్డి అప్పుడు బడంగ్‌పేటకు చెందిన 9మంది దళిత కుటుంబాలను పిలిచి 5.30 ఎకరాల భూమిలో వారికోసం జాగాలు ఇచ్చింది. మిగిలిన 1.10 గుంటలను ప్రజా భవన్‌కు(ఉచిత ఫంక్షన్‌హాల్), 7 ఎకరాలను వెజ్ మార్కెట్‌కు, 1 ఎకరాను కెనరా బ్యాంక్‌కు, 5.30 హౌస్ సైట్‌కు, 3.23 ఎకరాలను పాలిటెక్నిక్ కాలేజీకి, 3.35 ఎకరాలు ఎన్‌క్రోజ్‌మెంట్‌లో పోగా, 26 గుంటలను లైబ్రెరీకి, 1.27 ఎకరాలను మున్సిపల్ కార్పొరేషన్ భవనానికి, 2 ఎకరాలను ప్రజా వైద్య భవనానికి, 1.5 ఎకరాలను నర్సరీకి, ప్రధాన రహదారిలో 3.6 ఎకరాలు పోయిందన్నారు. ప్రస్తుతం 1.30 ఎకరం మాత్రమే మిగిలిఉన్నదని వారు అన్నారు. ఇది కలెక్టర్, ఆర్డీఓ, స్థానిక తహసీల్దార్ తీసుకున్న నిర్ణయాలని అన్నారు. భూమిని కేటాయించిన వాటిలో ప్రస్తుతం భవన నిర్మాణాలు పూర్తి కావచ్చాయని తెలిపారు. మిగిలిన ఎకరన్నర భూమిని మరోమారు దళితులకు ఇచ్చేందుకు మంత్రి ముందుకు వచ్చారని అన్నారు. అందుకు సంబంధించిన పేర్లను కూడా ఇచ్చామని పేర్కొన్నారు. కొందరు దళిత వ్యక్తులు కావాలనే ఇతర పార్టీల ముసుగులో మంత్రి సబితారెడ్డిని బద్నాం చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. డ్రామాలు ఆడుతున్న వ్యక్తులు కూడా గతంలో భూమి జాగాలు అందుకున్నారని ధ్వజమెత్తారు. ఇంకా 16 ఎకరాలు ఉందని మాయమాటలు చెప్పి పలు పార్టీల నాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదంతా పచ్చి అబద్ధమన్నారు. మంత్రి సబితారెడ్డి చలువతోనే దళితులు బాగుపడ్డారని పేర్కొన్నారు. సమావేశంలో కర్రె కృష్ణ, కర్రె బల్వంత్, పుట్టగళ్ల సంతోష్, సాయి, మహేష్, యాదగిరి, కృష్ణ, యాదయ్య, నర్సింగ్, రాములు, నర్సింహ తదితరులున్నారు.

ఆహ్వానం, వీడ్కోలు



న్యాయమూర్తి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

రంగారెడ్డి కోర్టులు: జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.హరేకృష్ణ భూపతి పదవీ విరమణను పురస్కరించుకుని సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాద సంఘం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హరేకృష్ణ భూపతి దంపతులను, నూతనంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడుతున్న ఎస్.శశిధర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. న్యాయమూర్తి హరేకృష్ణ భూపతి, జిల్లా కోర్టుకి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి డా. పట్టాభి రామారావు, న్యాయవాద సంఘం అధ్యక్షులు డీకొండ రవీందర్, కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి, న్యాయవాద పరస్పర సహకార సంఘం ఉపాధ్యక్షురాలు సునితా బర్ల, సంచాలకులు డా.బాచిరెడ్డి శాయి రెడ్డి పాల్గొన్నారు.

వానొచ్చిందంటే వరద పారాల్సిందే!



భారతినగర్‌లో పారుతున్న వరద

హస్తినాపురం: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. చినుకు పడిందంటే చాలు డివిజన్ పరిధిలోని సాగర్‌ఎన్‌క్లేవ్‌కాలనీ, రెడ్డికాలనీ ద్వారకా తిరుమలకాలనీ, భారతినగర్, విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్‌కాలనీల్లో రోడ్లన్నీ జలమయమవుతాయి. గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన బాక్సు డ్రెయిన్ పనుల మూలంగా వరదనీరు పెద్ద ఎత్తున కాలనీలలోకి చేరి ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.



హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో బురదమయంగా మారిన రోడ్డు

పద్యం నాటక పోటీలో జాతీయ స్థాయి బహుమతి



బహుమతి అందుకున్న మురళీకృష్ణ సాంస్కృతిక సంఘం

నాగోలు: అభినయ ఆర్ట్స్ తిరుపతి స్థాయి పద్యం నాటక పోటీలలో ఎల్‌బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్‌లోని మురళీ కృష్ణ సాంస్కృతిక సంఘం వారి ఆధ్వర్యంలో వేసిన వసంత రాజకీయం పద్యనాటకానికి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థాయి బహుమతి అందుకున్నారు. ఆదివారం రాత్రి తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరణాకర్‌రెడ్డి చేతులమీదగా బహుమతి అందుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల రాంచందర్‌రావు, దర్శకుడు సోమ అంజిరెడ్డి, డాక్టర్ యస్. రామచందర్ రావు, నటీ నటులు సోమ అంజిరెడ్డి, ఆకులు సదానందం, హరినాథ్, చిట్టి బాలనాగేశ్వర్‌రావు, వెంగమాంబ పాల్గొన్నారు.

ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు



ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ సుజాతానాయక్

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్‌పరిధిలోని వివిధ ప్రాంతాలలో బోనాల ఉత్సవాల అనంతరం హస్తినాపురం సౌత్ కాలనీలో ఫలహార బండి ఊరేగింపులో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్, ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు.

ఘనంగా మూడు గుళ్ల బోనాల ఉత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కెపురం డివిజన్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు అధ్వర్యంలో ఆదివారం రాత్రి మైసమ్మ ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో రామకృష్ణపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, శివ, గట్ల రవీంద్ర, తలాటి రమేష్ నేత, కృష్ణ రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, ఏవీ రావు పాల్గొన్నారు.



హస్తినాపురంలోని శ్రీకంఠమహేశ్వర ఆలయంలో..



మైసమ్మ ఫలాహారం బండి ఊరేగింపులో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి